**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 10.08.2024** **సమయం 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రంలోని జల విద్యుత్ ప్రాజెక్టుల్లో గరిష్ట ఉత్పత్తికి అన్నీ చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులను ఆదేశించారు.
2. హైదరాబాద్ లో గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ 3 వేల 350 కోట్ల రూపాయిల పెట్టుబడులు పెట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.
3. స్థానిక రైతుల కష్టాలు తీర్చే గౌరవెల్లి ప్రాజెక్టు కోసం 431 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

4. వచ్చే ఐదేళ్లలో ప్రధాన మంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లో 2 కోట్ల ఇళ్లు , పట్టణ ప్రాంతాల్లో కోటి ఇళ్లు నిర్మిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

**విద్యుత్: భట్టి**

రాష్ట్రంలోని జల విద్యుత్ ప్రాజెక్టుల్లో గరిష్ట ఉత్పత్తికి అన్నీ చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో 17 రోజుల ఉత్పత్తికి సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కృష్ణ , గోదావరి పరివాహక ప్రాంతాలలో వర్షపాతా న్ని దృష్టిలో ఉంచుకుని జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట ఉత్పత్తిని సాధించాలన్నారు. ఈ ఉదయం మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో థర్మల్ , హైడల్ విద్యుత్తు ఉత్పాదనకు సంబంధించి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యుత్ ఉత్పాదనలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా , నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలుంటాయని హెచ్చరించారు.

(MSL)

**GREEN DATA CENTER- CM**

హైదరాబాద్ లో గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ దశల వారీగా సుమారు 3 వేల 350 కోట్ల రూపాయిల పెట్టుబడులు పెట్టనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, IT పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఆ సంస్థ చైర్మన్ వెంకట్ బుస్సా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆ సంస్థ రాష్ట్రంలో తమ విస్తరణ ప్రణాళికలను వెల్లడించింది. అందులో భాగంగా 100 మెగావాట్ల అత్యాధునిక AI ఆధారిత డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మాట్లాడుతూ, AI ఆధారిత గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు వల్ల పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు వస్తాయని అన్నారు.

(MSL)

**Add CM**

మరోవైపు హైదరాబాద్ లో జంతు ఆరోగ్య సేవల సంస్థ జొయిటిస్ ( Zoetis Inc.) తమ కార్యకలాపాలను విస్తరించనున్నట్లు కూడా ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ఆ సంస్థ ఈ కార్యకలాపాలు ప్రారంభిస్తుందని , దీనివల్ల వందలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. అమెరికాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందంతో ఆ కంపెనీ ప్రతినిధులు సమావేశమైన అనంతరం, ఈ నిర్ణయాన్ని వెల్లడించింది.

(SDP)

**PONNAM PRABHAKAR**

వారం రోజుల్లో 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని , సాంకేతిక సమస్యలతో రుణమాఫీ పూర్తి కానివారు వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండలంలోని రామవరం గ్రామ రైతు వేదిక క్లస్టర్ లో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై జరిగిన అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని రీతిలో ఇప్పటికే ఒక లక్షా 50 వేల రూపాయల లోపు ఉన్న వారికి రుణమాఫీ జరిగిందన్నారు. స్థానిక రైతుల కష్టాలు తీర్చడానికి గౌరవెల్లి ప్రాజెక్టు కోసం 431 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి పేర్కొన్నారు.

(PTC, Siddipet)

**MARATHON**

హైదరాబాద్ లోని Bureau of Civil Aviation Security కార్యాలయం అధ్వర్యంలో జరిగిన 10 కిలోమీటర్ల మారథాన్ రేస్ ను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న Aviation Security Culture Week లో భాగంగా హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విమానాశ్రయాల భద్రత ప్రాధాన్యత గురించి మంత్రి వివరించారు. విమానాశ్రయ సిబ్బంది , అధికారులు , పౌర విమానయాన సంస్థల DDG రమ్య భారతి, రీజనల్ డైరెక్టర్ అనిల్ కుమార్ , సహా పలువురు ఉన్నతాధికారులు , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

(MSL)

**SAMPOORNATHA ABIYAN BYTE**

సంపూర్ణత అభియాన్ లో భాగంగా ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలోని గర్భవతులందరికీ పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా అన్నారు. జిల్లాలో సంపూర్ణత అభియాన్ అమలు తీరుపై మా ఆకాశవాణి ప్రతినిధి సౌమ్యతో ఆమె మాట్లాడుతూ...

(BYTE)

(పిటిసి, హన్మకొండ)

**SANGA REDDY**

సంగారెడ్డి జిల్లాలోని 647 గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు 9.21 కోట్ల రూపాయల విడుదలైనట్లు జిల్లా పంచాయతీ అధికారి టీ. సాయి బాబా తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన CFC గ్రాంట్ కింద కేంద్రం ఈ నిధులు గ్రామ పంచాయితీలకు అందజేసిందని చెప్పారు. గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం , తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కోసం ఈ నిధులు ఖర్చు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

(PTC)

**NAGARJUNA SAGAR**

నాగార్జున సాగర్ జలాశయానికి వరద కొనసాగుతుండటంతో 26 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా , ప్రస్తుత నీటిమట్టం 588 అడుగులుగా ఉంది. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి సామర్థ్యం 312.5 టీఎంసీలు కాగా , ప్రస్తుత నీటి నిల్వ సుమారు 306 టీఎంసీలుగా ఉంది. విద్యుత్ ఉత్పత్తి కి, కుడి, ఎడమ కాలువలకు సాగు నీరు ఇవ్వడం కోసం మొత్తం 3లక్షల 39వేల 595క్యూసెక్కుల నీటినీ దిగువకు వదులుతున్నారు. మరోవైపు ఎగువన శ్రీశైలానికి జూరాల , సుంకేసుల జలాశయాల ద్వారా 2లక్షల 75వేల క్యూసెక్కుల నీరు వస్తుండటంతో 10గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జున సాగర్ లో పర్యాటకుల రద్దీ పెరిగింది.

(PTC, Nalgonda)

**GODAVARI**

సుమారు 5 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 32 అడుగులకు తగ్గింది. ఎగువన కురిసిన వర్షాలకు తాలిపేరు, కిన్నెరసాని ప్రాజెక్టుల లో కూడా వరద నీరు వచ్చి చేరడంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. రెండు రోజుల క్రితం భద్రాచలంలో కురిసిన భారీ వర్షాలకు ఆలయ పరిసర ప్రాంతాలు బురద మయం కావడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

(PTC, Khammam)

**REV OVERALL CABINET**

వచ్చే ఐదేళ్లలో ప్రధాన మంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన కింద 3 కోట్ల కొత్త ఇళ్లను నిర్మించనున్నట్లు సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు. కేంద్ర మంత్రి వర్యుల నిర్ణయాలకు ఆయన నిన్న రాత్రి ఢిల్లీలో విలేకరులకు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో 2 కోట్ల ఇళ్లు , పట్టణ ప్రాంతాల్లో కోటి ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఈ పథకానికి బడ్జెట్‌లో 3 లక్షల 60 వేల కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు వివరించారు. ఈ పథకం కింద పట్టణ ప్రాంతాల్లో పనిచేసే మహిళల కోసం వసతి గృహాలు ఏర్పాటుకు అవకాశం కల్పిస్తారు. పేదలు , అల్పాదాయ, మధ్యాదాయ వర్గాలకు నాలుగు శాతం వడ్డీ రాయితీతో 25 లక్షల రూపాయల వరకు రుణాలు అందజేస్తారు. కాగా , ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

(NSD)

**VOTERS**

రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా 2025 జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లు నిండేవారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. ఓటు హక్కు కోసం ఆన్ లైన్ , ఆఫ్ లైన్ పద్దతిలో దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్త ఓటర్ల నమోదు తో పాటు ఓటరు వివరాలు సరి చేయడానికి ఈ నెల 20 నుంచి బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి సవరణ ప్రక్రియ చేపడతారు.

(EDITOR)